అజీజ్ అధ్యక్షతన టీడీపీ సమన్వయకమిటీ సమావేశం

నెల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయకమిటీ సమావేశం జరిగింది. జిల్లా పార్టీ నూతన కార్యాలయం కొరకు స్థల సేకరణ, నిర్మాణం, జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పీఏసీఎస్ త్రిసభ్య, ఏఎంసీ, దేవాలయాలు, జిల్లాలో ఉన్న ఇతర నామినేటెడ్ పదవుల నియామకం, అధ్యక్షుల వారి అనుమతి తో మరికొన్ని అంశాలు అజెండాగా సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎండీ ఫరూక్, ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర యాదవ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు పాల్గొన్నారు.

రూ.2.31కోట్లు అభివృద్ధి పనుల ప్రారంభం

వలేటివారిపాలెం ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండలంలోని కలవల్లగ్రామంలో ఆదివారం రూ.2.31 కోట్లు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. నూతనంగా నిర్మించి 31.06లక్షలతో నిర్మించిన 2గోకులం షెడ్లను ప్రారంభించారు. రూ. 2కోట్లుతో కలవళ్ల నుంచి వీఆర్‌కోట వరకు గలలింకు రోడ్డును సీసీ రోడ్డు ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత సోమినేని రవీంద్ర, రిటైర్డ్ టీచరు మాదాల మాల్యాద్రితోపాటు పలువురు అధికారులు తెదేపా నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెలేని పలువురు ఘనంగా సన్మానించారు.

రాజేంద్రప్రసాద్‌ను గెలిపించే లక్ష్యంగా పనిచేయాలి

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త :ఉమ్మడి కృష్ణా , గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎప్పికల సందర్భంగా చిలకలూరుపేట నియోజకవర్గంలో ఆదివారం ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీఈఎంసీఎల్ చైర్మన్ దినేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారని, ఉపాధ్యాయులు అందరూ కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు ఉన్నారు.

విద్యార్థిని పట్ల స్కూల్ వ్యాన్ డ్రైవర్ అమానుషం

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: విద్యార్థులను నిత్యం స్కూల్ వ్యాన్ లో బడికి తీసుకెళ్లే వ్యాన్ డ్రైవర్ తన వ్యాన్‌లో వచ్చే ఏడవ తరగతి విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఘటనపై నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఆదివారం కేసు నమోదయింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు ఇలా ఉన్నాయి. స్థానిక నాలుగవ మైలు ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థిని నవలాకుల గార్డెన్స్‌లో ఉన్న ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. నిత్యం స్కూల్ వ్యాన్ లో పాఠశాలకు వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ స్కూల్ వ్యాన్‌కు సతీష్ అనే వ్యక్తి డ్రైవర్‌గా వ్యవహరిస్తుంటాడు. గత నెల 28వ తేదీ సతీష్ డ్యూటీకి సెలవు పెట్టి సునీల్ అనే తన స్నేహితుడికి వ్యాను బాధ్యతలు అప్పగించాడు. ఎప్పటిలానే సదరు బాలిక తన ఇంటి వద్ద నుండి వ్యాన్‌లో పాఠశాలకు బయలుదేరింది. కొద్ది దూరం వెళ్ళాక బాలికకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆ వ్యాను వెనకనే మోటార్ సైకిల్ పై వస్తున్న సతీష్ బాలిక పరిస్థితి గమనించి ఇంటికి తీసుకెళ్తానని నమ్మబలికి బాలికను తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకుని కోడూరు బీచ్ ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఈ సమయంలో బాలిక ప్రతిఘటించగా చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేశాడు. ఇక్కడ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి తిరిగి బాలికను ఇంటి వద్ద దిగబెట్టే క్రమంలో ఒక నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి మరోసారి బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికీ చెప్పినా చంపేస్తానంటూ హెచ్చరించడంతో భయపడిన బాలిక సంఘటనపై ఎవరికీ చెప్పలేకపోయింది. అయితే గత వారం రోజులుగా బాలిక తీవ్ర మనోవేదకు గురై, ఎవరితోనూ సరిగా మాట్లాడకుండా మౌనంగా ఉంటుండడంతో బాలిక తల్లికి అనుమానం వచ్చి ఆరా తీయగా జరిగిన సంఘటనను తల్లికి చెప్పుకొని భోరున వినిపించింది. వెంటనే బాలిక తల్లి నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు నిందితుడు కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తాం

నెల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం : ముత్తుకూరు గేటు వద్ద ఫ్లై ఓవర్ పై పెయింటింగ్ లను పరిశీలించిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.నగరంలోని స్థానిక ముత్తుకూరు గేటు వద్ద ఫ్లైఓవర్ పై వేస్తున్న పెయింటింగ్ లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం సాయంత్రం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఇష్టా రాజ్యంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు.అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో మరో మూడు నెలల్లో చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి చెప్పారు ..ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ నిబంధనలను చాలా వరకు సడలించామన్న మంత్రి ఈనెలాఖరులోగా ఐదంతస్తుల బిల్డింగ్ అనుమతులను సరళ తరం చేస్తున్నామని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ యజమానులకు అధికారులతో ప్రమేయం లేకుండా అనుమతులను మంజూరు చేస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రజలందరూ ప్రస్తుత నిబంధనల మేరకు బిల్డింగ్ అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టాలని సూచించారు, 2014లో మంత్రిగా ఉన్న సమయంలోనగరంలోని పార్కులన్నిటిని ఆధునికరించడం జరిగిందని అలాగే డివైడర్లను ఏర్పాటు చేసి మొక్కలను పెంచి సుందరంగా తీర్చిదిద్దామని, వైసిపి ప్రభుత్వం వచ్చి వాటిని అడ్డగోలుగా నిర్వీర్యం చేసిందనన్నారు , నెల్లూరు నగరంలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్లను ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు అమృత్ పథకం, స్వచ్ఛభారత్ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధికి మరో వెయ్యి కోట్ల నిధులు అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు,రాష్ట్ర ప్రజలు మరి కొద్ది రోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందని ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు..

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం,ఫిబ్రవరి9ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 1025 క్యూసెక్కుల వంతున వరద ప్రవా హం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 64.850టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2800, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.748 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ఆత్మకూరులో పట్టాలు ఎక్కనున్న అభివృద్ధి పనులు

ఆత్మకూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు ఘనంగా నిర వ్హి ంచారు. తొలుత ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజలకోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 20లక్షల రూపాయలతో శ్రీసీతారాముల స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రులతో కలిసి రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆత్మకూరులో 1.70కోట్ల జడ్పీ నిధులతో నూతన పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్‌అండ్‌బి అతిథిగృహాన్ని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నూతన మహాత్మా జ్యోతిరావ్ పూలే బిసి గురుకుల పాఠశాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం గడిచిన 10సంవత్సరాల కాలంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకొనక నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో 5గురు మంత్రులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని తాను శాసన సభ్యుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఉన్న సమయంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశానన్నారు. కొన్ని పనులు ఆసమయంలో పూర్తి చేయలేకపోయామన్నారు. ఆనాటి నుంచి నేటి వరకువాటికిసంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలు పూర్తిగా అటకెక్కాయన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మంత్రి కాని , శాసనసభ్యుడు కానీ నియోజకవర్గ అభివృద్ధివైపు దృష్టి కేంద్రీకరించలేదన్నారు. నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంత అభివృద్ధిని మరలా పట్టాలు ఎక్కించడానికి ప్రజల మద్ధతు అవసం´మన్నారు. రాష్ట్రంలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ దెబ్బతినిందన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో రైతాంగం సోమశిల ప్రాజెక్ట్ దుస్థితిని ప్రభుత్వానికి విన్నవించినా తట్టెడు మట్టికూడా వేయలేదన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులు ఆగడానికి కాంట్రాక్టరే కారణమ న్నారు. కాంట్రాక్టర్ల కోసం టెండర్లు పిలిచారే తప్ప పనులు చేయాలనే ఉద్దేశం గత ప్రభుత్వానికి లేదన్నారు. ఆత్మకూరు పట్టణానికి అమృత-2 పథకం కింద 10కోట్ల రూపాయలతో సోమశిల నుండి ప్రతి రోజు తాగునీటిని ప్రజలకు అందిస్తున్నా మన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను తాత్కాలికంగా ఉన్న భవనాల్లో మొదలు పెట్టేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకున్నామన్నారు. త్వరలోనే ఈ రెసిడెన్షియల్ స్కూలుకు 10ఎకరాల స్థలాన్ని కేటాయించి నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో నే ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. ఏఎస్‌పేట దర్గా అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్ , నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సహకరిస్తా మన్నారని రాబోయే కాలంలో మరింత వేగంగా ఆత్మకూరు అభివృద్ధికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తామని మంత్రి పునరుదా ఘటించారు. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవిత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని మహిళాపక్షపాతి అన్నారు. బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసిలకు పెద్దపీట వేశార న్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే సంకల్పంతో బిసి కార్పోరేషన్ ద్వారా ఇతోదికంగా రుణాలు మంజూరు చేస్తూ పలు పరిశ్రమ స్థాపనకు ప్రోత్సాహిలిస్తున్నారన్నారు. లక్ష మంది మహిళలకు టైలరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం బిసి హాస్టల్స్ భవనాలకు మరమ్మత్తులకు 100కోట్లు మంజూరు చేసిం దన్నారు. రాష్ట్రంలో 105 బిసి రెసిడెన్షియల్ పాం´శాలలుంటే అందులో 105 పాఠశాలలను టిడిఎ ి ప్రభుత్వమే ప్రారంభించిందన్నారు. రహదా రులు భవనాల శాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల పాపాలతో రాష్ట్రంలో ని రోడ్లన్నీ అధ్వాన్నంగాయ తయార య్యాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అన్ని రోడ్లకు మరమ్మత్తులకు అభివృద్ధికి చర్యలు చేపట్టా మన్నారు. 27వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతుత్లకు 1120కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు 79శాత ంపనులు పూర్తిగా 18వేల కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మత్తులు పూర్తయినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో 1300కి.మీ రహదారులను పబ్లిక్, ప్రవేట్ భాగస్వామ్యంతో ఏజెన్సీ కి అప్పగించి రహదారుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర పురపాలక , పట్టణా భివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళ సముదాయంలో రామాలయాలను నిర్మించాలని ఆనం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. వైసిపి ప్రభుత్వ తప్పిదా లతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని ందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అపార అనుభవంతో మళ్ళీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను సద్వినియోగం చేస్తామన్నారు. 2019లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా 5350కోట్లు మంజూరు చేయించామని వైసిపి ప్రభుత్వం రావడంతోకేంద్ర ప్రభుత్వం 70శాతం నిధులు అందించేంఉదకు రాష్ట్రానికి అవకాశం కల్పిస్తే మ్యాచింగ్ ఇవ్వకుండా నిధులు రాకుండా చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీల అభివృద్ధికి మరో వెయ్యికోట్ల నిధులు కేటాయింపు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు మరికొద్దిరోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం తరహాలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 30వేల టిడ్కో గృహాలు మంజూరైతే ఆత్మకూరు 1056 ఇళ్ళను మంజూరు చేయించారన్నారు. టిడ్కో కాలనీలో రామాలయాలు నిర్మించడం సంతోషకరమన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు బిపిసిఎల్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టులు రావడం గర్వంగాఉందన్నారు. రైల్వే ప్రాజెక్టులకు 9వేల 400కోట్లు మంజూరు చేసిం దన్నారు.జిల్లాలోని పాటూరు వీవర్స్ క్లస్టర్‌కు 78 లక్షలు 200కుటుంబాలకు మంజూరు చేసిం దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్‌సైరవిద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం బిసి బాలికల గురుకుల పాఠశాలలో ని విద్యార్థులతో మంత్రులు, ఎంపి , ప్రజా ప్రతినిధులు ముఖాముఖిగా మాట్లాడి సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్ మాధవీలత, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ గంగాధర్, పిఆర్ ఎస్ఇ అశోక్‌కుమార్, ఆర్‌డిఒ పావని, మున్సి పల్క మీషనర్ గంగా ప్రసాద్, ప్రిన్స్‌పాల్ రమ్యశ్రీ, పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహానాడుని విజయవంతం చేస్తాం

- స్థల సేకరణ నిర్మాణ బాధ్యత అజీజ్ దే
- ఎన్టీఆర్ ఆశయం ఆత్మకూరులో అమలు
- నామినేటెడ్ పదవులకు పేర్లు ఇచ్చాం
- తుది నిర్ణయం అధిష్టానందే

నెల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం : ఎమ్మెల్యేలు అందరిని సమన్వయం చేసుకొని కొన్ని విషయాలపై అనేక విషయాలపై చర్చించడం జరిగిందని రాష్ట్ర మైనార్టీ శాఖ నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఎండీ ఫరూక్ తెలిపారు. ఆదివారం ఆత్మకూరులో పలు అభివృద్ధికార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన ఎండీ ఫరూక్ నెల్లూరులో శనివారం సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కడపలో జరగబోయే మహానాడు గురించి చర్చించడం జరిగిందని, అందరం కలిసికట్టుగా ఎమ్మెల్యేలతో పాటు ఆ సభను విజయవంతం చేస్తామని ఫరూక్ ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా నెల్లూరు నగరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం కోసం స్థల సేకరణ, నిర్మాణం బాధ్యతలు కూడా జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్‌పై ఉంచామని ఆయన తెలిపారు. బీసీ బిడ్డలకు మంచి విద్యా వసతి కల్పించాలన్న ఎన్టీఆర్ ఆశయం ఆత్మకూరులో అమలు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆనం రామనారాయణరెడ్డి మంచి వసతి గృహాన్ని నిర్మిస్తున్నారని ఫరూక్ వివరించారు. అనంతరం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కులాల వారీగా బేరీజు వేసుకొని నామినేటెడ్ పదవుల కోసం ఇన్‌ఛార్జీ మంత్రికి పేర్లు ఇచ్చామని తుది నిర్ణయం అధిష్టానం తీసుకుంటుందని తెలియజేశారు. మే నెలలో కడపలో జరగబోయే మహానాడు నూతన కార్యాలయ నిర్మాణం గురించి చర్చించడం కూడా జరిగిందని అజీజ్ వెల్లడించారు. రాష్ట్ర ఖజానా ఖాళీ ఉన్న ఉన్న వనరులను సమకూర్చుకొని జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంపై చర్చలు జరిగాయని తెలిపాడు. ఆత్మకూరులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశాడు. జిల్లా నాయకులందరి సారధ్యంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అబ్దుల్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

నిరు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం..

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8 నెలలలో 6 సార్లు దిలీప్‌నీ చెక్కులు అందచేశాం.సిఎం చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మనుసున్న ముఖ్యమంత్రి అని వేమిరెడ్డి దంపతులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు ప్రశంసించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు 18 లక్షల 39 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికి 6 సార్లు దిలీప్‌నీ చెక్కులు అందచేశామన్నారు. గతంలో దిలీప్‌నీ కు అప్లై చేస్తే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి వుండేదన్నారు. అనారోగ్య పీడితులు సహాయం ఆర్థించి అప్లై చేసుకున్న వెంటనే మానవతా దృక్పథంతో మంజూరు చేస్తున్న ముఖమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి దిలీప్‌నీ (ముఖ్యమంత్రి సహాయ నిధి) మరియు లివీది లెటర్ ఆఫ్ క్రిడెట్) ద్వారా కోవూరు నియోజకవర్గంలో 85 లక్షల 93 వేల రూపాయల విలువైన చెక్కులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దిలీప్‌నీ చెక్కులు అందుకున్నపలువురు తమను ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, షేక్ జమీర్, ఆవుల వాసు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమ్మ తల్లి.... కాపాడు తల్లి.... కరుణించు అమ్మ

కలువాయి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : సత్యమైన తల్లి శ్రీసత్యమ్మ తల్లి,,,, కాపాడు తల్లి..... కరుణించు అమ్మ అంటు శ్రీసత్యమ్మ తల్లికి పాల పొంగళ్ళు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని తోపు గుంట గ్రామ దేవత శ్రీసత్యమ్మ తల్లికి ఆదివారం 15 వ వార్షికోత్సవ సందర్భంగా పాల పొంగళ్ళు కార్యక్రమాన్ని వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి సాంప్రదాయ బద్ధంగా గంపలను అలంకరించుకొని అమ్మవారికి సారె,పొంగలి సామగ్రిని మేళతాళాలతో ఉరేగింపుగా అమ్మవారి సన్నిధానం చేరుకొని పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నివేదన చేశారు. ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈకార్యక్రమానికి గ్రామంలోని ఆడపడుచులు,దూర ప్రాంతాలకు వెళ్ళిన గ్రామస్తులు సైతం తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఇటీవల నూతనంగా అమ్మ వారి ఆలయ నిర్మాణం ప్రారంభించిన తరువాత మొదటి సారిగా నిర్వహించే ఈకార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక మైన పూలు, విశేష అలంకరణ నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని మద్యహ్నం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో అమ్మవారి దేవస్థానం కమీటి సభ్యులు భక్త బృందం వేడుకలను పర్యవేక్షించారు.

నియోజకర్గ స్థాయి పోటీలలో లుంబినివిద్యార్థులకు మొదటి స్థానం

చేజర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలంలో అపస్ ఆదివారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులో చేజర్ల మండలంలో లుంబిని ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులకు మొదటి స్థానం సాది ంచారు. ఈ విద్యాలయం విద్యార్థులు మొదటి స్థానంకే హిమ వర్ణ ఏడవ స్థానం, వి.సాయి వెంకట్ చరణ్ ,9 వస్థానం అనూషాకు దక్కింది. ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్ ఉపాధ్యాయులు అభినందించారు.

అన్నారెడ్డిపాళెం పల్లిపాళెంలో పూరిల్లు దగ్గం

సంగం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో నెల్లూరు రమణమ్మ అనే మహిళ ఇల్లు పూర్తి స్థాయిలో దగ్ధమై పోయింది. రమణమ్మ ఇంట్లో లేని సమయంలో విద్యుత్ షార్టు సర్కుట్ కాగా మంటలు ఎగిసిపడి ఇల్లు మొత్తం కాలిపోయింది. ఆసమయంలో రమణమ్మ ఇంట్లో లేదు. బ్రతుకు దెరువు కోసం పనికి పోయి ఉన్నింది. ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

భక్తి శ్రద్ధలతో సాయిబాబా మందిర వార్షికోత్సవం వేడుకలు

కలువాయి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీషిర్డిసాయిబాబా మందిరం నందు ఆదివారం 11 వవార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలోభాగంగా తొలుతగా భక్తుల చే స్వామి వారి మూల విరాట్‌కు పాలభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం మహాగణపతి పూజా, పుణ్యాహవచనం, పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన,అష్టోత్తర నామ పూజలు నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గోని బాబాను దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.స్వామి వారికి విశేష పూల అలంకర భక్తులను ఆకట్టుకునింది. మద్యహ్నం దేవస్థానం ఆద్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. వెంకయ్యస్వామి పరిశోధనా సంస్థ అధ్యక్షులు అల్లు బాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో సత్సంగ ం నిర్వహించారు. సాయింత్రం స్వామి వారి పల్లకి సేవ,భజనా కార్యక్రమానలు నిర్వహించారు.

నడక ఆరోగ్యానికి మంచిదంటున్న యూత్ వాకర్స్

దగదర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలో ఉదయాన్నే నడిస్తే ఆరోమంచిదంటున్న యూత్ వాకర్స్. నడక వల్ల ఒత్తిడి తగ్గి రోజంతా ఎంతో హుషారుగా ఉంటుందని చెప్తున్నారు. వీరందరూ చేసే పనులు వేరైనా ఉద యాన్నే అందరూ కలిసి వాకింగ్ చేస్తుంటారు తుమ్మల శ్రీను వృత్తిరీత్యా టీవీ మెకానిక్ మళ్లీ చిల్లర దుకాణం, శ్రీనివాసులు ప్రైవేటు స్కూల్ నడుపుతుంటాడు. బాలసుబ్రహ్మణ్యం, మనోజ్‌కుమార్, వెంకటేశ్వర్లు వీరందరూ చెప్పేదల్లా వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని చేసే పని ఎంతో హుషారుగా చేయగలుగుతున్నామని షుగర్‌లు, బీపీలు ధరిచేరవని మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలని, అందువల్ల అందరూ వాకింగ్ చేస్తే మంచిదని చెప్తున్నారు.

పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థన జరిగాయి. ఈ కార్యక్రమం ముందుగా ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, ఎన్.రాఘవరెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఆశ్రమ స్థలదాత పోనక కనకమ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలు మాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజూల విద్యార్థులకు ఆశ్రమ స్థల దాత స్వతంత్ర సమరయోధురాలు పోనక కనకమ్మ జీవిత విశేషాల గురించి వివరించారు. అనంతరం పిల్లలకు తినుబండారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దగదర్తి మండలానికి చెందిన శ్రీనివాసులు (54) ఈనెల ఆరో తేదీ నగరంలోని బండారుపల్లి లో ఉన్న తమ బంధువుల ఇంటికి తన భార్యతో కలిసి వచ్చారు. అక్కడ ఆమెను వదిలిపెట్టి స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో స్థానిక మూలాపేట సమీపంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద ఓ వృద్ధురాలిని తన మోటార్ సైకిల్‌తో ప్రమాదవశాత్తు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన శ్రీనివాసులు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈ మేరకు నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఒంటరి మహిళలకు బియ్యంబస్తాలు వితరణ

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : కావలి బలిజ, కాపుసంక్షేమసంఘం అధ్యక్షులు తోట వెంకటశేషయ్య ఆధ్వర్యంలో కావలిలోని కార్యాలయంలో ఆదివారం 30 మంది ఒంటరిమహిళలకు ఉచితంగా 25 కేజీల బియ్యం బస్తాలను అందచేశారు. ఈ సందర్భంగా తోట వెంకటశేషయ్య మాట్లాడుతూ సంఘసభ్యులు గోగులపల్లి వాస్తవ్యులు సూరిశెట్టి గోపికిషన్ సహకారంతో ఈ మహిళలకు బియ్యం బస్తాలను అందచేయడం జరిగిందన్నారు. ఏ దిక్కూలేని 30 మంది ఒంటరి మహిళలకు నెలకు సరిపడా 25 కేజీల బియ్యపు బస్తాలను దాత గోపికిషన్ చేతులమీదుగా అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేధా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పాపిశెట్టి జానకిరామ్, నున్నా సశ్చితానందం, హరిబాబు, బచ్చు ప్రసాదరావు, నాగేశ్వరరావు, బలిజ, కాపుసంక్షేమసంఘం సభ్యులు, ఒంటరిమహిళలు పాల్గొన్నారు.

అభ్యుదయ రచయిత సయ్యద్ షరీఫ్‌కు ఘననివాళులు

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : ప్రముఖ అభ్యుదయ రచయిత, కావలి పిజి సెంటర్ విశ్రాంత ఉద్యోగి సయ్యద్ షరీఫ్ అనారోగ్యంతో ఆదివారం కావలిలో మృతిచెందారు. ఆయన మృతికి సంతాపంగా కావలి కసాయివీధిలోని కామ్రేడ్ శివరామసుబ్బయ్య భవనంలో షరీఫ్ స్మారకసభను నిర్వహించారు. సిపిఎం నేత తాళ్లూరు మాల్యాద్రి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. షరీఫ్ చిత్రపటానికి విశ్రాంత బిఎస్ఎన్ఎల్ డి.ఈ రావికోటిరెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, అభ్యుదయవాదులు కాలేషా, జాన్, దస్తగిరిబాష, షేక్.మస్తాన్, చాకలికొండ శారద, రావికోటిరెడ్డి, తాళ్లూరి మాల్యాద్రి తదితరులుపాల్గొని మాట్లాడారు. మంచి మిత్రులు, సామాజిక సేవాభిలాషి, చిన్నపుస్తకాల అభ్యుదయ రచయిత షరీఫ్ నిరాడంబరత, సామాజిక ధృక్పథం ఎంతో ప్రశంశనీయమన్నారు. పేదలకు తనకున్నదానిలో అన్నదానం, చలికాలంలో దుప్పట్లు పంపిణి చేయడం వంటి సేవాకార్యక్రమాలు చేసేవారన్నారు. చాలా కష్టపడి కావలి చరిత్రను రాశారన్నారు. అది అముద్రితంగా ఉండడం ఆయన ఆర్థికపరిస్థితికి దర్పణమన్నారు. అబ్దుల్‌కలామ్ జీవితచరిత్రను రచించారన్నారు. అభ్యుదయ రచయిత షరీఫ్‌కు స్వంత ఇల్లుకూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో హయ్యూల్ హయ్యూం (చురకశ్రీ), కిర్మాణి సర్దార్ హుస్సేన్, షేక్.మస్తాన్, షరీఫ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

50యేళ్ల తర్వాత పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలకు వచ్చి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్న వైనమిది. పదేళ్లు, పాతికేళ్ల తర్వాత పూర్వవిద్యార్థులు కలుసుకోవడం ఓ ఆనవాయితీ. అయితే, ఈ తరుణంలో 50యేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడం అత్యంత అరుదైన విషయం. ఒకరినొకరు గుర్తుపట్టలేని పరిస్థితుల్లో పరిచయం చేసుకుంటూ ఆనాడు చేసుకున్న స్నేహసంబంధాలను నెమరువేసుకోవడం ఓ ప్రత్యేకతను సంతరించుకున్నట్లయింది. 1974-75 సంవత్సరంలో కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. కావలి విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాల గోల్డెన్ జూబ్లీ సమావేశంలో పూర్వ విద్యార్థులందరూ కలుసుకున్నారు. అందరూ ఒక్కసారిగా ఒకరిమొఖం ఒకరు చూసుకున్న వేళ ఇది. "ఎక్కడో పుట్టి... ఇక్కడే చదివి... వేరే ప్రాంతాలలో ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడి మళ్లి ఇక్కడే కలిశామంటూ పాడుకున్న పాటతో అందరి కళ్లు చెమర్చాయి". 50యేళ్లనాటి ముచ్చట్లను గుర్తుచేసుకుంటూ చదువు, ఉద్యోగం, కుటుంబ నేపథ్యవివరాలను ఒకరికొకరు పంచుకున్నారు. 50యేళ్ల క్రితం పదవతరగతి చదువుచెప్పిన లెక్కల మాస్టారు మధుసూధన్‌రావు, సైన్సు మాస్టార్ సుధాకర్‌రావులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మెమోంటోలు అందచేశారు. ఈ పూర్వ విద్యార్థులైన నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డిల నాయకత్వంలో ఈ విద్యార్థులందరూ ఇక్కడ కలిశారు. వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న పూర్వ విద్యార్థులందరూ కావలి విశ్వోదయలో కలిశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్, ఆనాటి పదవతరగతి బ్యాచ్ విద్యార్థి అయిన దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విశ్వోదయ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు 120 దేశాలలో కావలి బావుటాను ఎగురవేశారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వై.విజయ్‌శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాదాత, విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, దివంగత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. విశ్వోదయ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ద్వారకనాథ్‌చౌదరి పూర్వ విద్యార్థులకు ఎంతగానో సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువర్యులను సత్కరించడంతోపాటు, భౌతికంగా లేని గురువులను పూర్వవిద్యార్థులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో 1974-75 బ్యాచ్ పదవతరగతి విద్యార్థుల రీయూనియన్ సమావేశానికి వివిధ రాష్ట్రాలనుంచి 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడినుంచి తుమ్మలపెంట సముద్రానికి వెళ్లారు. దాదాపుగా అందరూ 65యేళ్లు పైబడిన పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది.

షేర్‌మార్కెట్ ట్రేడింగ్ పేరుతో పలువురికి కుచ్చుటోపి..!

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త: షేర్‌మార్కెట్ ట్రేడింగ్ పేరుతో సరికొత్త మనీస్కీంలా సాగుతున్న నిర్వాహకుడి గుట్టురట్టయింది. మూడు రోజులనుంచి ఈ వ్యాపారం సాగిస్తున్న నిర్వాహకుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. దాదాపు 150 కోట్లరూపాయలు షేర్‌మార్కెట్ ట్రేడింగ్‌లో పలువురు పెట్టుబడులు పెట్టినట్లు దుమారంలేచింది. ఈ సరికొత్త మనీస్కీం బట్టబయలుకావడంతో పెట్టుబడి పెట్టినవారంతా లబోదిబోమంటున్నారు. ఈ వ్యవహారభాగోతమంతా కావలిలోనే జరిగింది. కావలి మున్సిపాలిటిపరిధిలోని ముసునూరు మర్రిచెట్టుకాలనీలో ఒక భారీ భవనంలో ఈ ట్రేడింగ్ ముసుగులో మనీస్కామ్ బయటపడింది. మర్రిచెట్టుకాలనీలో మూడంతుస్తుల అధునాతన భవనం నిర్మించి ఓ వ్యక్తి షేర్‌మార్కెట్ ట్రేడింగ్‌ను నిర్వహిస్తున్నారు. మోసగాళ్లచేతుల్లో మోసపోవద్దని పదేపదే పోలీసుఅధికారులు అప్రమత్తం చేస్తున్నప్పటికి ఎక్కువశాతం ఈ షేర్‌మార్కెట్ ట్రేడింగ్‌లో పోలీసులే పెట్టుబడులు పెట్టడం చెప్పుకోదగ్గ విశేషం. లక్షరూపాయలు కడితే నెలకు 8వేల రూపాయలు కమీషన్ కింద ఆ వ్యక్తి ఇస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ షేర్‌ట్రేడింగ్‌లో డబ్బులు కట్టినవారిని తీసుకువచ్చినవారికి కూడా ఆ నిర్వాహకుడు కమీషన్లు ఇస్తారట. దీంతో దాదాపు నాలుగుయేళ్లనుంచి షేర్‌మార్కెట్ ట్రేడింగ్ ముసుగులో భారీ మనీస్కీంలాంటిది జరుగుతుంది. ఎక్కువశాతం పోలీసులే ఈ స్కీమ్‌లో పెట్టుబడులుపెట్టడంతో పట్టణంలోని పలువురుకూడా కమీషన్ ఆశకు కక్కుర్తిపడి పోటీలుపడి ఇన్వెస్ట్‌మెంట్ చేశారు. అయితే, ఈ భాగోతం బట్టబయలు కావడంతో ఆ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న, ఈ రోజు కావలిలోని పలు పోలీసుస్టేషన్లలో షేర్‌మార్కెట్ ట్రేడింగ్ నిర్వాహకుడిపై ఫిర్యాదులు చేశారు. ఇంతపెద్దస్థాయిలో ఇలాంటి మనీస్కీమ్‌లాంటిది జరుగుతుంటే పోలీసుశాఖలోని విజిలెన్స్, ఇంటలిజెన్స్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడంపట్ల కూడా పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కావలిలోని ఓ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ పలు ఫిర్యాదులు వస్తున్నాయని మాత్రమే రాయండి, వారి పేర్లు ప్రస్తుతం బహిర్గతం చేయమని ఆ సార్ చెప్పారు. మరో సి.ఐని ప్రశ్నిస్తే నిర్వాహకుడిని విచారిస్తున్నాం... వివరాలు తర్వాత వెల్లడిస్తాం... అంటూ పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ భాగోతం మాత్రం కావలిలో దుమారం రేపింది. చాలామంది అప్పులు తీసుకునివచ్చి ఈ మనీస్కీమ్‌లో డబ్బులు పెట్టినట్లు సమాచారం. ఈ డబ్బులు రాకపోతే చాలా కుటుంబాలు రోడ్డునపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతాయన్న సమాచారం జోరుగా వినిపిస్తుంది. జిల్లా ఎస్పీకి ఈ భాగోతం తెలుసోతెలియదో, 3 రోజులనుంచి ఇంకా పోలీసులు గోప్యంగా ఉంచడంపట్ల పలుఅనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు ఈ భాగోతాన్ని బట్టబయలుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాలో ఏనోట విన్నా కావలిలో 150కోట్ల స్కామ్‌మాటే వినిపిస్తుంది.

ఆలనాపాలనాలేని శివాలయం - అడ్రస్‌లేని అధికారులు ఆక్రమణలకు గురవుతున్న ఆలయ భూములు

వలేటివారిపాలెం పిబ్రవరి 9, ప్రభాతవార్త : వలేటివారిపాలెంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం గత కొంతకాలంగా ఆలనాపాలన కరువైంది. దేవాదాయశాఖ పరిధిలో ఉన్నప్పటికిని సంబందిత అధికారులు అడ్రస్‌లేరు.వీరు ఎక్కడో ఉంటరో తెలియని పరిస్థితి.లక్షలాదిరూపాయలు జీతభత్యాలుగా తీసుకుంటున్నప్పటికిని వారానికి ఒకసారిగూడా దేవాలయం వైపు కన్నెత్తిచూచిన దాఖలాలు లేవు.నిత్యం దీపం పెట్టే దిక్కులేరు. ప్రతిరోజు భక్తుల సందర్శనార్థం పూజా కార్యక్రమాలు నిర్వహించాలి.పర్యవేక్షించాల్సిన అదికారి సుమారు 70కి.మీ దూరంలోని ఒంగోలులో ఉంటుంటారు. ఆలయ బాగోగులు గాలికి వదిలేశారు.పరిసర గ్రామాల్లోని భక్తులు ఆది,సోమవారాలలో పూజాకార్యక్రమాల నిమిత్తం పూజారికి కబురుపెడుతుంటారు.మిగిలిన రోజుల్లో ఆలయం ఆకతాయిల ఆలవాలమవుతుంది.ఇక ఆలయఅభివృద్ధి గురించి సంబందిత అధికారులు ఏనాడు ఆలోచించిన పాపాన పోలేదు. ఆలయఆలనా పాలనా నిమిత్తం ఆనాటి పెద్దలు పోలినేనిపాలెం,రోళ్లపాడు, చుండి,ఉప్పలపాడు,మేకపాడు తదితర గ్రామాల్లో సుమారు 150ఎకరాలకి పైగా ఆలయభూములు కేటాయించారు.ఈ భూములును కౌలుకి ఇస్తున్నారు. తద్వారా ఆలయ ఆలనాపాలనా చూడాల్సి ఉంది.పోలినేనిపాలెం,ఉప్పలపాడులో తప్ప మిగిలిన గ్రామాల్లోని పొలాన్ని ఆక్రమణదారులే అనుభవిస్తున్నారు. వీటి గురించి ఆరాతీయాల్సిన అధికారులు ఆ దిశగా ఆలోచించిన దాఖలాలే లేవు. ఇవి కాక ఆలయం చుట్టూ గల వందల ఎకరాలు సైతం కనుమరగైపోతున్నాయి.దేదీప్యమానంగా విరాజిల్లింది: క్రీ.శ.13వ శతాబ్దంలో రెడ్డిరాజుల కాలం నుంచి చుండి రాజులు కాలం వరకు ఈ ఆలయం భక్తుల పూజా కార్యక్రమాల్తో ధూపదీపనైవేద్యాలతో ధేదీప్యమానంగా విరాజిల్లింది.ఒకప్పుడు ఆధ్యాత్మికేంద్రంగా విరాజిల్లింది.ఆలయ చరిత్రను గోడలపై శిల్పసౌందర్యంగా మలిచారు.ఆ కుడ్య సంపద వర్ణనాతీతం.ఈ ఆలయం పరిధిలో 101 కోనేరు,101 దేవాలయాలు ఉండేవి.నేడవి కాలగర్భంలో కలిసిపోయాయి.సమీప ప్రాంతాలలోని వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు.స్వామివారిపై భక్తివిశ్వాసాలతో వలేటివారిపాలెంకు చెందిన పలువురు యువకులు భక్తబృందంగా ఏర్పడి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రత్యేక సందర్భాలలోనూ,కార్తీకమాసంలోనూ ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహిస్తుంటారు.వలేటి మధు తదితరులు జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు దారి సౌకర్యం కల్పించారు.అభివృద్ధికి ప్రయత్నం-విఫలం గతంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఈ ఆలయంతోపాటు జనార్దనస్వామి దేవాలయ అభివృద్ధిపై దృష్టిసారించారు.ప్రజల బాగసామ్యంతో ఆలయానికి పూర్వవైభవం తీసుకరావాలని బావించారు.ఈ మేరకు ఇంజనీరింగు అధికారులు 2009-10లో రూ.30లక్షలుకి ప్రతిపాదనలు తయారుచేశారు.గ్రామస్తులు పరిటాల వీరాస్వామి,గుత్తా గోపి తదితరుల ప్రజల బాగస్వామ్యంగా 10శాతం చొప్పున రూ.3లక్షలు చెల్లించారు.ఆ తరువాత దేవాదాయశాఖ ప్రజల కాంట్రిబ్యూషన్ 30శాతానికి పెంచడంతో వారు వెనుతిరిగారు. మరలా 2021లో రూ.80లక్షలతో మరలా ప్రతిపాదనలు చేశారు.అయినా వాటాదనం చెల్లించడానికి ఎవరూ ముందుకు రాలేదు.దీంతో మరలా ఆగిపోయింది.దీంతో ఆ ప్రయత్నం సైతం విఫలమైంది. ఆ తరువాత ఈ విషయం కనుమరుగైంది.

ఎమ్మెల్యే దృష్టిసారించాలి:

ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషిచేయాల్సిందిగా పలువురు భక్తులు కోరుతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజలు బారీగా ముందుకు వస్తున్నారు.ఈ నేపద్యంలో వలేటివారిపాలెం గ్రామపెద్దలు సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకపోవాలి.దాతల విరాళాలతోపాటు ప్రభుత్వం ద్వారా నిధులు సేకరించాలి.ఆలయానికి పూర్వవైభవం తీసుకరావాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కందుకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : కందుకూరు నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వం రావు పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి ఈనెల 15వ తేదీన కందుకూరు నియోజకవర్గం విచ్చేయుచున్న నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం పలికేందుకు భారీఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతన రోడ్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో సచివాలయం వద్ద కేజీటీ రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన బీటీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి శంకుస్థాపన చేశారు. వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలో 31.06 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 2 గోకులం షెడ్లు, నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 2.00 కోట్ల రూపాయలు నిధులతో కలవల్ల గ్రామంలోని సచివాలయం వద్ద నుండి లింగసముద్రం మండలం వీఆర్ కోట వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉలవపాడు మండలం ఆత్మకూరు పంచాయతీలోని కుమ్మరిపాలెం రోడ్డు నుంచి ఉలవపాడు పంచాయతీలోని కొల్లూరు గ్రామం ఎస్సీ కాలనీ వరకు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొదటగా నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, అదే విధంగా రెండో విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న కనెక్టివిటి రోడ్లను పూర్తి చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించామని దానిలో భాగంగానే ఈ నూతన బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్లు, సైడు కాలువలను ప్రాధాన్యత క్రమంలో తప్పకుండా నిర్మిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024లో జరిగిన ఎన్నికల్లో చారిత్రిక తీర్పు ఇచ్చి గెలిపించారని దానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్నా క్యాంటీన్ల వంటి పథకాలతో సంక్షేమ అమలు చేస్తూనే మౌలిక సదుపాయాలు పెట్టుబడులు సాధనతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు వలేటివారిపాలెం

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

కావలిరూరల్, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనంపై ప్రయా ణించే ప్రయాణీకులు ప్రతిఒ క్కరు హెల్మెట్ ధరించాలని కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కరుణాకరన్, బి.లక్ష్మిబాయిలు తెలియచేశారు. జాతీయ రహదారి భ్రదత మాసోత్సవాలలో భాగంగా కావలి సమీపంలోని ముసునూరు టోల్ప్లాజావద్ద ఆదివారం ద్విచక్రవాహనదారులకు, ప్రయాణీకులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకరన్, లక్ష్మిబాయిలు మాట్లాడారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలియచేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేటపుడు తప్పనిసరిగా సీటుబెల్టు ధరించాలని లేని పక్షంలో జరిమాన విధించడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ద్విచక్రవాహనదారులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

గమళ్ల కులస్తులకు మద్యంషాపులు కేటాయించాలి

కావలిరూరల్, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలంలోని అర్హులైన గమళ్లకులస్తులకు మద్యంషాపులు కేటాయిం చాలని కావలి రూరల్ మండల గౌడ సంఘం నేతలు కావలి డివిజన్ ప్రధానకా ర్యదర్శి ఉప్పాల శ్రీనివాసులుగౌడ్, కావలి నీటిసంఘం అధ్యక్షుడు ఉప్పాల వెంకయ్య గౌడ్, గౌడసంఘం అధ్యక్షులు ఉప్పాల శ్రీ నివాసులుగౌడ్, కావలిరూరల్ మండల జనసేనపార్టీ అధ్యక్షుడు గుడిపల్లి వెంకయ్యగౌడ్, కల్లుగీత పారిశ్రామికసంఘం నేతలు వెంకటేశుగౌడ్, ఉప్పాల మల్లికార్జునగౌడ్లు ఆదివారం కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేసి మాట్లాడారు. కావలి మండలంలోని గమళ్లకులానికి చెందినవారమైన మేము తరతరాలుగా కల్లు, మద్యం వ్యాపారం ద్వారా జీవనం సాగిస్తున్నామన్నారు. ఇదే మా కులవృత్తి అని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మద్యంపాలసీ ప్రకారం కావలి రూరల్ మండలంనకు ఒక మద్యంషాపును గౌండ్ల కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలియచేశారు. కాని, నెల్లూరు జిల్లా లేదా కావలి మండలంలో గౌండ్ల కులస్తులు ఎవ్వరూలేరని తెలియచేశారు. గమళ్ల కులస్తులు ఎవ్వరికి గౌండ్ల కులస్తులుగా (బిసి-బి) సర్టిఫికేట్లు ఎవరికి లేవన్నారు. తహశీల్దారుకూడా గౌండ్ల కులస్తులుగా ఎటువంటి సర్టిఫికెట్లు మంజూరు చేయలేదని తెలియచేశారు. కాని కావలి రూరల్ మండలంనకు గౌండ్ల కులంవారికి అన్నట్లు పాలసీ వచ్చిందని తెలిపారు. కాని కొందరు గౌండ్ల కులంనకు చెందినవారు అక్రమంగా రెవిన్యూవారితో లాలూచిపడి తప్పుడు ధృవీకరణ సర్టిఫికెట్లు సంపాదించి మద్యంషాపులకు మూడు అప్లికేషన్స్ (మూడు టెండర్లు) వేసియున్నారని తెలిపారు. టెండర్లు వేసిన ముగ్గురు గౌండ్ల కులమునకు చెందినవారు కాదని తెలిపారు. కావలి రూరల్ మండలంనందు గౌండ్లకులమువారు ఎవరూ లేరని తెలియచేశారు. దీనిపై సరైన విచారణ జరిపి నకిలీగౌండ్ల కులధృవీకరణ సర్టిఫికెట్లు మంజూరు చేసినవారిమీద, సర్టిఫికెట్లు పొంది టెండర్లు వేసినవారిపై తగు చర్యలు తీసుకుని సదరు మద్యంషాపు చట్టం ప్రకారం గమళ్ల కులంవారికి వచ్చే విధంగా న్యాయం చేయాలని వారు కోరారు.

5, 52 డివిజన్ల కార్యకర్తలతో భేటీ అయిన చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 5వ డివిజన్ వై సి పి నాయకులు వెట్టి సుకుమార్ ఆధ్వర్యంలో 5,52 వ డివిజన్ నుంచి యువత పెద్ద సంఖ్యలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. వాటి అన్నింటి కోసం రాబోయే రోజులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కలిసి కట్టుగా పనిచేస్తుందని చంద్రశేఖర్ రెడ్డికి తెలియచేశారు. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని. క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి. వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హంజా హుసేని, జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, మాజీ ఏఎంసిఛైర్మెన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి,మైనార్టీ నాయకులు యస్దానీ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ రూపంలో అంకమ్మ తల్లి

విడవలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండల కేంద్రంలో వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ రకాల అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కుంకుమార్చన పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులకు అమ్మవారు దుర్గమ్మ రూపంలో దర్శనమిచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ సేవకులు అందజేశారు. ఆలయ అర్చకులు కొర్నాగిరి, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

కాకర్లపాలెంలో బారన్ దగ్ధం రూ.7లక్షలు నష్టం

వలేటివారిపాలెం ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండలంలోని కాకర్లపాలెంలో నల్లబోతుల బ్రహ్మ య్యకి చెందిన పొగాకు బారన్ శనివారం సాయ ంకాలం అగ్నికి ఆహుతైంది. పంటకొచ్చిన ఆకుతో పాటు బారన్,టైర్లు వగైరాలుతో కలిసి సుమారు రూ.7లక్షలకిపైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.సుమారు 1200 పచ్చాకుతో కూడిన అల్లుడుకర్రతో క్యూరింగు జరుగుతున్న సమయంలో కర్రజారి మొదు ్దగొట్టంపై పడడంతో ఈ ప్రమాదం సంబవించినట్లు తెలుస్తుంది.సమాచారం అందు కున్నకందుకూరు అగ్నిమాపకదళ అదికారి వారి ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ సందర్భంగా బాధితుడు బ్రహ్మయ్య మాట్లాడుతూ చేతికొచ్చిన పంటనోటికాడకి వచ్చేసరికి ఈ ప్రమాదం జరగడం వలన తాము తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు.సుమారు రూ.7లక్షలకి పైగ నష్టం వాటిల్లినట్లు ఆయన పేర్కొన్నారు.

బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మృతి

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త :కోవూరు బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వి. ఉమా మహేశ్వరరావు (52) ఆదివారం గుండె పోటుతో మృతిచెందారు.ఈ మేరకు ఆయన మృతదేహానికి కోవూరు బార్ అసోసియేషన్‌తో పాటు పలువురు న్యాయవాదులు సందర్శించి ఘన నివాళులర్పించారు.

పదవ తరగతికి ప్రత్యేక క్లాసులు

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివా, ఆదివారాలు సైతం పదవ తరగతి విద్యార్థులకు సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో వారికి పలు పాఠ్యాంశాలకు సంబంధించి రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం కూడా సెలవు దినాల్లో సైతం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని, వారికి మధ్యాహ్న భోజనం కూడా అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి మాట్లాడుతూ పరీక్షలకు ఇక 33రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం 4 నుంచి 5 వరకు ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందని, కోవూరులోని దాతలు సహకరించి ఈ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఇకనైనా మారండి

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో ముద్దాయిలుగా , నిందితులుగా, రౌడీలుగా, కేడీలుగా ఉన్న వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల మూలంగా ఈ విధంగా ముద్ర పడిన వారు తమ తీరును మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

ఎట్టకేలకు 15 ఏళ్ల తర్వాత తారు రోడ్డు ప్యాచ్‌లు

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : కోవూరు లోని ప్రధాన రహదారికి 20 సంవత్సరాల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ రోడ్డు పలు చోట్ల పూర్తిగా గుంతలమయం అయి ద్విచక్ర వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేసింది. గత 15 ఏళ్లలో ఈ రోడ్డుపై ఎటువంటి ప్యాచ్‌లు గానీ సంబంధిత ఆర్అండ్‌బీ శాఖ చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుంతలమయమైన ఈ రహదారికి ఎట్టకేలకు తారుతో ప్యాచ్‌లు చేసేందుకు సంబంధిత ఆర్అండ్‌బీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ శాఖకు డీఈగా వేణుగోపాల్‌రెడ్డి వచ్చిన తర్వాత పలు అభివృద్ధి పనులకు ఆయన సారథ్యంలో శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా దాదాపు 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్అండ్‌బీ అతిథి గృహానికి డీఈగా వేణుగోపాల్‌రెడ్డి వచ్చిన తర్వా మోక్షం లభించి ఈ అతిథి గృహం రూపు దిద్దుకుంది. ప్రస్తుతం కోవూరు ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలో గుంతల రోడ్లకు ప్యాచ్‌లు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

మాలకొండ ఆదాయం రూ.8.2లక్షలు

వలేటివారిపాలెం ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం కందుకూ రు శాసనసభ్యులు ఇంటూరినాగేశ్వ రరావు తోపాటు పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.8,28,253ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చ కులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ంద ్చేశా రు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టో ్తర పూజల వలన రూ.8,800లు, కుంకు మార్చన పూజల ద్వారా రూ.18,680లు, వివాహాల నిర్వహణ వలన రూ.10,000లు,తలనీలాలు టిక్కె ట్లు వలన రూ.37,4500లు,వాహనపూజల వలన రూ.2,340లు, ప్రత్యేకదర్శనం రూ.2,78,700లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.620లు,రూముల అద్దెలు రూ.36,120లు,కవర్లు అమ్మకం వలన రూ.7,500లు, అన్నదానం నిమిత్తం రూ.2,51,023లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,65,420లు విరాళాలు 11,600లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

తిరుపతిలో పుస్తక ప్రదర్శనపై హిందూ మతోన్మాద గుండాల దాడిని ఖండించండి

– ఐఎఫ్‌టీయు డిమాండ్

ఉలవపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : తిరుపతిలో విశాలాంధ్ర బుక్ హౌస్‌లోని "పెరియార్ జీవిత చరిత్ర" పుస్తకాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం 8గంటలకు దాడి చేసిన హిందూ మతోన్మాద శక్తులను తక్షణమే అరెస్టు చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని ఇస్కాన్ పక్కనే ఉన్న టీటీడీ గ్రౌండ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో విశాలాంధ్ర బుక్‌సాప్‌పై శనివారం సాయంత్రం 8గంటల సమయంలో హిందూ మతోన్మాదులు దాడి చేసి పెరియార్ జీవిత చరిత్ర పుస్తకాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించిన పుస్తక షాపు నిర్వాహకులపై దాడికి పాల్పడ్డారు. రచన స్వేచ్ఛపై, భావాల స్వేచ్ఛపై దాడి చేసి ప్రగతిశీల భావాలను తుదిముట్టించాలని హిందూ ఫాసిస్ట్ శక్తులు దాడి చేస్తున్నాయి. ఈ దాడికి వ్యతిరేకంగా పోరాడాలని దళిత, గిరిజన ప్రగతిశీల శక్తులు, ప్రజా స్వామ్యవాదులకు పిలుపునిచ్చారు.

కోతి చేసిన ఘనకార్యంతో కూలిన ఐదు విద్యుతు స్తంబాలు

బిట్రగుంట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ లో ఆదివారం కోతి వికృతచేస్టాలతో ఐదు కాలం చెల్లిన విద్యుత్ స్తంబాలు నెలకొరిగిన సంఘటన జరిగింది. అయితే అదృష్టవశాత్తు ఆమార్గంలో అదే సమయంలో జనసంచారం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాలంచెల్లిన విద్యుత్ స్తంభంపైన కోతి ఎక్కి తీగలను బలంగా ఊపడంతో దానితోపాటు మరోనాలుగు స్తంబాలు నేలకొరిగాయి. ప్రమాదం జరిగిన వెంటనే లైన్ మెన్ బ్రహ్మయ్య, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భర్త గండూరి శ్రీనివాసులు,

కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన దేవరపాలెం ప్రజలు

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలో 29వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దేవరపాలెం గ్రామంలో ప్రారంభమైంది. గ్రామ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల కు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసు కుంటూ ముందుకు సాగుతున్న సాగారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి సమస్య లను తెలుసుకుంటున్నరు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించాను. టీడీపీ నాయకులు ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.

శ్రీమేధాలో ఉచిత కంటి వైద్యశిబిరం

కావలిరూరల్, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని శ్రీమేధా జూని యర్ కళాశాల ఆవరణంనందు పెట్లకూ రు చాగణం లలితమ్మ భాస్క రరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గౌరీశం కర్‌నాయుడు, సీఈఓ సీతారా మానా యుడుల నేతృత్వంలో ఆదివారం ఉచిత కంట ివైద్యశిబిరాన్ని తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ నేత్రాలయం ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యసమస్యలకు సీనియర్ నేత్రవైద్య నిపుణులైన స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ పావని, డాక్టర్ లక్ష్మిశిరీషలు కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ ఉచితవైద్య శిబిరంలో కావలి, మండలం పరిసర ప్రాంతాలనుంచి వచ్చిన 250 మంది కంటి జబ్బులతో బాధపడేవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 75 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. 50 మంది రోగులకు ఉచితంగా కంటి అద్దములు, 30 మందికి ఉచితంగా ఆపరేషన్లకోసం ఎంపికచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమేధాజూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, పాపిశెట్టి జానకిరామ్, డైరక్టర్ కె.హరినారపరెడ్డి, పాశం శ్రీనివాసులు, బండికోటి చలపతిరావు, నాగిశెట్టి శ్రీనివాసులు, ట్రస్ట్ ఏఓ కృష్ణ గల్ల, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై ఈనెల 14నుండి 20వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమం

ఉలవపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : సీపీఎం రామకృ ష్ణాపురం శాఖా సమావేశం ఆదివా రం కత్తి సుజాత అధ్యక్షతన జరిగి ంది. ఈ సమావేశంలో సీపీఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడు తూ ఎన్నో ఎండ్లు క్రితం కరేడు రామకృష్ణాపురం గిరిజనులకు స్మశాన స్థలం కేటాయించారని, అయితే ఇటీవల కాలంలో చుట్టు పక్కల రైతులు గిరిజనుల స్మశాన స్థలాన్ని ఆక్రమించి జామాయిల్ మొక్కలు వేశారని, స్మశాన స్థలాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని ఆక్రమణలను తొలగించి రామకృష్ణాపురం గిరిజనుల స్మశాన స్థలాన్ని వారికి అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు, ఏలూరి నాగార్జున, పొన్నం రామలక్ష్మమ్మ, చేవూరి వెంకటేశ్వర్లు, మల్లవరపు అంకమ్మరావు, వీసం సుభాషిణి, కత్తి వెంకటేశ్వర్లు, భారతి, జాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురుకులపాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి

బిట్రగుంట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 190 "డా.బీ.ఆర్. అంబేద్కర్ గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మీడియం) లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని బోగోలు సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి ఒక ప్రకటన లో కోరారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు మార్చి నెల ఆరవతేది లోగా హెచ్‌టిటిపిఎస్: // ఎపిబిఆర్ ఎజిసి ఈటి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఐఎన్/ ఆన్లైన్ ద్వారా.చేసుకోవాల్సి వుంటుందన్నారు.ఈ గురుకుల విద్యాలయాలు ప్రత్యేకంగా పేద, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం. వీటిలో విద్యార్థులు, సెల్‌ఫోన్ సంస్కృతి నుండి దూరంగా, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మంచి ఆరోగ్యం మరియు మంచి జీవన శైలి నేర్చుకోవచ్చు.

గురుకులాల ప్రత్యేకతలు :- ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, పౌష్టికాహారం, ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు స్టూడెంట్ స్టేషనరీ, స్పోర్ట్స్ (ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, మరియు మరిన్ని) క్రమశిక్షణ మరియు ఆత్మస్థైర్యం, జీవిత నైపుణ్యాలు మరియు తదితర అనేక సౌకర్యాలు.ఈ అవకాశాన్ని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అపస్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

అనంతసాగరం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని టిజెఎన్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో అపస్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పరిక్షలు నిర్వహి ంచారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపస్ 34సంవత్సరాలుగా సేవలదించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు 10వ తరగతి తొలగిమెట్టని ప్రతి ఒక్కరూ డాక్టర్, ఇంజనీర్, రాజకీయ ప్రతినిధులుగా ఎదగాలన్నారు. విద్యార్థులు మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన ప్రవేటు ఉన్నతపాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. విశ్వసాయి జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో మొదటి విద్యార్థికి ఉచిత సీటు, రెండవ విద్యార్థికి 75శాతం రాయితీ, 3వ విద్యార్థికి 65శాతం రాయితీ కల్పించారు. అనంతరం సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచిపరమేశ్వర్‌రెడ్డి అపస్ కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అపస్ మండల అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, రాష్ట్ర కార్యదర్శి చెన్నూరు, శ్రీనివాసులురెడ్డి , సభ్యులు, విద్యార్థులు హాజరయ్యారు.

విజయం అంటే ఒక గమ్యం కాదు నిరంతర ప్రయాణం..

వివేకానంద విద్యా సంస్థలు దినదినాభివృద్ధి చెందాలి. తల్లి తండ్రుల ఆకాంక్షలు నెరవేర్చండి. విద్యార్థులకు సమయ పాలన అవసరం, పరాజయం విజయానికి పునాది కావాలి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : చదువు పరీక్షల కోసం మాత్రమే కాదు. జీవితాన్ని నిర్మించుకోవడానికి ఒక శక్తివంతమైన ఆయుధమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , నెల్లూరులోని అనిల్ గార్డెన్స్ లో జరిగిన వివేకానంద విద్యా సంస్థల 28 వ వార్షికోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివేకానంద విద్యా సంస్థల ఫౌండర్స్ రాధాకృష్ణ, ఉషారాణి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భముగా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సామాజిక సేవకు సంబంధించి ప్రదర్శించిన షార్ట్ ఫిల్మ్ విద్యార్థులను అలరించింది. వేదికపై ఆశీనులైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివేకానంద విద్యా సంస్థల డైరెక్టర్ దినేష్ గజమాలతో ఘన సన్మానం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితానికి ఒక బలమైన పునాదిని నిర్మించే సమయమన్నారు. జీవనం వేరు జీవితం వేరని రెండిటినీ సమన్వయం చేసుకొంటూ ముందుకు సాగాలని ఆమె విద్యార్థినీ, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

వేడుకగా సిద్ధీ విఘ్నేశ్వరస్వామి వారి



ఆలయం 28 వ వార్షికోత్సవం

బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరురోడ్డులోని సిద్ధీ విఘ్నేశ్వరస్వామి వారి ఆలయం 28 వ వార్షికోత్సవం వేడుకగా జరిగింది.స్వామి వారి సన్నిధిలో వేడుకగా పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు.

శ్రీషిర్డి సాయిబాబా సేవాలో పుట్టా దంపతులు

బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని శ్రీషిర్డిసాయిబాబా సన్నిధిలో జరుగుతున్న మహాకుంభాభిషేకం వేడుకలలో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కమీటి సభ్యులు అడెపల్లి శ్రీనివాసులు,అర్చకులు వారిని ఆహ్వానించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

నుడా చైర్మన్ కోటంరెడ్డిని సత్కరించిన అమరా సోదరులు

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : కావలి పట్టణ అన్నపూర్ణ క్లాత్‌మార్కెట్‌లోని అమరా బ్రదర్స్ షాపులో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని దుశ్శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపినేత, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, వైసిపినేత అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, టెలికాం అడ్వైజరి కమిటి సభ్యుడు బిజెపినేత కుట్టబోయిన బ్రహ్మానందం, బిజెపి 1వపట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, టిడిపినేతలు సన్నిబోయిన నారాయణ, సన్నిబోయిన కమల్‌కుమార్, బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అమరాసోదరులతో కొద్దిసేపు ముచ్చటించారు.

టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుయాదవ్‌ను సత్కరించిన గుండ్లపల్లి

కావలి, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుయాదవ్‌ను కావలి టిడిపి సీనియర్‌నేత గుండ్లపల్లి మురళియాదవ్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావుయాదవ్‌తో ఉన్న అనుబంధాన్ని మురళి నెమరువేసుకుంటూ ముచ్చటించారు.

హరిజనవాడ, ప్యాడిసన్‌పేటలో పర్యటించిన మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి

దగదర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : దగదర్తి మండలంలోని పెద్దపుత్తెడు పంచాయతీ హరిజనవాడ, ప్యాడిసన్‌పేట గ్రామాల్లో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదివారం పర్యటించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామా వాసులు రవీంద్రనాయుడును ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా అక్కడి వారికి గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంట్, పైపులు రవీంద్రనాయుడు తన సొంత నిధులతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితో పాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తిరుపతి, చంటి, సారధి, హరీష్, సుమన్, ప్రవీణ్, సురేంద్ర, నాగభూషణ్ తదితరులు ఉన్నారు.

ఫరూక్‌కి వినతిపత్రం అందజేసిన సురేంద్రబాబు

నెల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖా మంత్రి, నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఎండీ ఫరూక్ ఆత్మకూరు పర్యటనలో భాగంగా నెల్లూరు నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన ఫరూక్‌కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు ఓరందురు సురేంద్రబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ యొక్క గౌరవవేతన నిధులు త్వరగా మంజూరు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలని అదే విధంగా స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని కోరారు. చర్చి నిర్మాణ విషయంలో అనుమతుల సరళీకృతం చేయాలన్నారు. నామినేటెడ్ పదవులలో బీసీ-సీకి తగిన ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి క్రైస్తవ అభ్యున్నతికి పాటుపడాలని ఆయన ఫరూక్‌ని కోరారు.

ఏకవల్య గురుకుల పాఠశాల అడ్మిషన్లకు దరఖాస్తులు

కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మండలంలోని చంద్రశేఖరపురం గ్రామంలో ఉన్న ఏకవల్య గురుకుల పాఠశాలలో 6వ తరగతిలో చేరికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి. విష్ణు ప్రియ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన బాలబాలికలకు మాత్రమే అర్హులు పాఠశాలలోని 30 బాలుర, 30 బాలికల కు మొత్తం 60 సీట్లను కేటాయించమన్నారు. ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలి. ఐదవ తరగతి విద్యార్థితో పాటు ఈ ఏడాది మార్చి 31 నాటికి 10 నుండి 13 ఏళ్ల వయసు ఉండాలన్నారు. దరఖాస్తు చేసే విద్యార్థిని,విద్యార్థులు ఆధార్ తో పాటు తల్లిదండ్రుల ఆధార్, విద్యార్థి సంతకంతో కూడిన పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేయాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ చేసుకోలేని వాళ్లు ఏకవల్య గురుకుల పాఠశాలలో 9490957261, 955347050 నంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు రాత పరీక్షలు నిర్వహించి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు

- రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ చీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి
- మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం..
- వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం

నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందు బాటులోకి తీసుకువచ్చినట్లు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ చీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని చీఫ్ కమీషనర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్ధంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుం టుంది. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదా రులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండ కూడదని జయలక్ష్మి స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించ కూడదు. ఆర్‌సీసీ రూఫ్/ ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుం టామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్‌రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జయలక్ష్మి కోరారు.

సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేయండి

- సోలార్ ప్యానెల్స్‌కు 25 ఏళ్లు గ్యారంటీ - 20 ఏళ్లు ఉచిత విద్యుత్ - బ్యాంకు రుణాలు

నెల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని చిల్డ్రన్స్ ఫార్కులో సోలార్ విద్యుత్ వినియోగంపై రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్.సునీల్ కుమార్ సోలార్ వెండర్స్‌తో ఏర్పాటు చేసిన సోలార్ ఎక్స్ పో, అవగాహనను జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ మొదటగా మున్సిపల్ కమీషనర్ సూర్య తేజకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎక్స్ పోను ఇంత చక్కగా ఏర్పాటు చేసిన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్.సునీల్ కుమార్‌కు అసిస్టెంట్ ఇంజనీర్స్‌కు వెండర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సోలార్ విద్యుత్ వినియోగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇది విద్యుత్ సంస్థల పని చేస్తున్న ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగ బాధ్యత అని తెలిపారు. రాబోతున్న వేసవిలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడానికి ఈ సోలార్ విద్యుత్ ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ సోలార్ పలకలు మీ ఇంటిపై ఏర్పాటు చేసుకున్నందు వల్ల విద్యుత్ ఉత్పత్తే కాకుండా మీ ఇండ్లు కూడా చల్లగా ఉంటుందని తెలిపారు. ఇప్పుడు మనం బయట మార్కెట్లో యూనిట్ ధర ఎక్కవ రేటుతో కొని వినియోగదారులకు ఇస్తున్నామని అదే సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే మీరు మీ ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకుని మిగిలింది మా గ్రిడ్‌కు పంపించవచ్చని తెలిపారు. 25 సంవత్సరాల గ్యారంటితో ఈ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలో మీరు పెట్టే పెట్టుబడి మీకు పూర్తిగా వస్తుందని మిగిలిన 20 సంవత్సరాలు మీరు ఫ్రీగా వాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సునీల్ కుమార్, 17వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్, చిల్డ్రన్స్ పార్కు ఫౌండర్ పాముల రమణయ్య, అసిస్టెంట్ ఇంజనీర్స్ గోపాల కృష్ణ, ముని శేఖర్, సురేష్, విజయ్ కుమార్, జూనియర్ ఇంజనీర్స్, రెవెన్యూ సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 51వ డివిజన్ యువత

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 51వ డివిజన్ చెందిన ప్రకాశం చందు ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా సేవలు అందిస్తామని వారు తెలిపారు. వారికి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పనిచేస్థామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందీప్, కాయల వరప్రసాద్, సరిత, ప్రమీల, అన్నమ్మ, కరుణ, సుజాత, సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

కోవూరు,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకుని రావడానికి వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని సహాయ సంచాలకులు సుజాత తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టర్ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమిగల ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతులను గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలను పొందేలా చేస్తుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వం అందించే పథకాలు నిరాటంకంగా పొందేందుకు ఈ సంఖ్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులు ఈ సంఖ్య కోసం నమోదు చేసుకునేందుకు తమ ఆధార్ నెంబర్, దీంతో పాటు ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్ పట్టాదారు పాస్ పుస్తకం తీసుకుని వారి వారి గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వాల ద్వారా అందించే భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు , అన్నదాత సుఖీభవ, పంటల బీమా రుణాలపై వడ్డీ రాయితీ సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాలు, పంట రుణాలు పెట్టుబడి సాయం, సూక్ష్మ సేద్యంపై రాయితీ పొందేందుకు ఈ సంఖ్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఇరువర్గాల మద్య ఘర్షణ - ఏడుమందికిగాయాలు

మనుబోలు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : మనుబోలు బద్దివోలు గ్రామంలోని అరుంధతీయ వాడలో ఇరువర్గాల మద్య ఘర్షణ జరిగింది. ఏడు మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం నాడు పంచాయితీ మంచినీటి కుళాయి వద్ద చిన్నపాటి గొడవ చిలికిచిలికి గాలివానాగా మారి ప్యాక్షన్ సినిమాను తలపించే విధంగా ఘర్షణ జరిగింది. స్థానికుల కథనం మేరకు ఇరువర్గాల మద్య మాటామాట పెరిగి గొడవ చోటు చేసుకుంది. పరస్పరం కర్రలు రాళ్ళతో దాడులు చేసుకున్నారు. కిరణ్ తలకు తీవ్ర గాయమై ఏడు కుట్లుపడ్డాయి. అదే విధంగా రాజేష్,మమత,శాంతిలకు గాయాలు అయ్యాయి. గ్రామంలో అరుపులు,కేకలతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. బాధితులను 108 వాహనంలో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న బద్దవోలు గ్రామంలో గొడవలు చోటు చేసుకోవడంతో గ్రామం ఒక్కసారి ఉలిక్కి పండింది. గ్రామ ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. మనుబోలు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయమ్మకు ఘన నివాళులు

కోవూరు,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ , జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి సతీమణి విజయలక్ష్మి మృతిచెందడం విధితమే. ఈ మేరకు ఆదివారం జిల్లా వైసీపీ అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డిలు ఆదివారం విజయలక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాధన్నను, కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పార్టీలకతీతంగా వైసీపీ, టీడీపీ, సీపీఎం, బీజేపీ పార్టీలకు చెందిన అనేకమంది నాయకులు విజయమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.

ఆత్మకూరులో 5గురుమంత్రుల పర్యటన విజయవంతం

ఆత్మకూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో మంత్రుల బృందం పర్యటన ఆత్మకూరు నియోజకవర్గం నుంచే నాంది పలికింది. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో 5గురు మంత్రులు ఆదివారం పట్టణంలో పర్యటన జరిపి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈకార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు ఏర్పాట్లను ఘనంగా చేసి మంత్రుల పర్యటనను విజయవంతం చేశారు. రాష్ట్రంలోనే టిడ్కో గృహ సముదాయంలో తొలిసారిగా ఆత్మకూరు పట్టణంలోని టిడ్కో ఇళ్ళ సముదాయంలో 20లక్షల రూపాయలతో నూతన రామాలయ నిర్మాణానికి మంత్రి రామనారాయణరెడ్డి సారధ్యంలోని మంత్రుల బృందం శంఖుస్థాపన కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఆర్‌అండ్‌బి అతిథిగృహం, బిసిబాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంత్రుల చేతులమీదుగా ప్రారంభించారు. ఆత్మకూరులోని పంచాయతీరాజ్ అతిథిగృహానికి జిల్లా పరిషత్‌నుంచి 1.70కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. మొత్తంగా జిల్లాలో తొలిసారిగా 5గురుమంత్రుల బృందంచే ఆత్మకూరు పట్టణంలో అట్టహాసంగా పూర్తిస్థాయిలో మంత్రుల పర్యటన విజయవంతం కావడంతో ఆత్మకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి శ్రేణుల్లో జోష్ నింపింది. ఆత్మకూరు నియోజకవర్గానికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో పూర్వ వైభవం వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా, ఉమ్మడి రాష్ట్ర మంత్రి గా ఉన్న సమయంలో ఆత్మకూరు పట్టణంలోని 100పడకల జిల్లా ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఆత్మకూరు మున్సిపాల్టీ ఏర్పాటు తదితర అంశాలు ఎంతో పేరు తెచ్చాయి. మరో దపా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలోనే మరోసారి ప్రాధాన్యతా స్థానం దక్కే అవకాశం ఉందని అభివృద్ధి కార్యక్రమాల పరంగా ప్రాధాన్యతను సంతరించుకోనుందని ఈప్రాంత వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తిరుమల వెంకన్నకు ఆవుదూడ ను సమర్పించి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దంపతులు

బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక చైర్‌పర్సన్ సుప్రజా మురళీ దంపతులు ఆవు , దూడను బహుకరించారు. తిరుపతిలోని గోశాలలో స్వామి వారికి ఆవు , దూడను బహుకరించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు మాట్లాడుతు స్వామి వారికి ఆవుదూడ బహుకరించే అవకాశం మాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

మహనీయుల ఆశయాసాధనకు కృషి

నెల్లూరు,ఫిబ్రవరి9 ప్రభాతవార్త-విద్య : మహనీయుల ఆశయాసాధనకు తనవంతు కృషి చేస్తామని హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్.ఇంతియాజ పేర్కొన్నారు... హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అయన నగరంలోని గాంధీ, అంబేత్కర్, నెహ్రూ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ మనం స్వతంత్రంగా జీవనం సాగిస్తున్న మన హక్కులను మనం కాపాడుకుంటున్న అంటే దీని వెనుక మహాత్మా గాంధీ మరియు మన దేశానికి రాజ్యాంగాన్ని రచించిన వారిలో ప్రముఖ భూమిక పోషించిన వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారు రచించిన రాజ్యాంగమే నేటికీ మనల్ని ముందుకు నడిపిస్తుందన్నారు.., అలా నే ఎందరో స్వతంత్ర సమరయోధులు కృషి కూడా ఉంది వారిలో ఒకరైన జాకీర్ హుస్సేన్ గారు మన దేశానికి 1967 నుండి 69 వరకు భారత మూడవ రాష్ట్రపతిగా సేవలందించడం జరిగిందన్నారు..నేడు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏపీ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇలాంటి మహనీయులు స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉంది అలా అని ప్రతి ఒక్కరు కూడా తమ హక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచారు.. ఏదైనా సమస్యలు ఉంటే మేము మీకు సహాయం చేసేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంస్థ పరితినిధ